క్లుప్తంగా

క్రీడాదుస్తుల వితరణ



క్రీడాదుస్తులను పంపిణీ చేస్తున్న దృశ్యం

కదిరి అర్బన్: స్థానిక ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం కదిరి, కాళసముద్రం గురుకుల పాఠశాల హ్యాండ్ బాల్ క్రీడాకారులకు బెటర్‌లైఫ్ ఫార్మసీ అధినేత శ్యాముల్ క్రీడా దుస్తులు వితరణ చేశారు. 40 జతల క్రీడా దుస్తులను ఆటగాళ్లకు అందజేశారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల పీడీ నరసింహాచారి, కదిరి హ్యాండ్‌బాల్ సంఘం సెక్రటరీ మహేష్, పీడీ కిషోర్, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పర్యటన

కనగానపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం జరగనున్న సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హాజరవుతున్నట్లు ఎంపీడీఓ అలివేలమ్మ తెలిపారు. ఉదయం 9 గంటలకు ముక్తాపురంలో కార్యక్రమాన్ని ప్రారంభించి, అనంతరం దాదులూరు, కనగానపల్లి, తగరకుంట, బద్దలాపురం, తూముచర్ల, భానుకోట, మద్దెలచెరువు, కేఎన్ పాళ్యం గ్రామాల్లో నిర్వహిస్తారన్నారు. గ్రామాల్లోని స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పింఛన్‌దారులు హాజరుకావాలన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు

కదిరి టౌన్: పట్టణంలోని ఆర్అండ్‌బీ కార్యాలయ సమీపంలో ఆదివారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం జరిగింది. మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, నాయకులు వజ్ర భాస్కర్‌రెడ్డి, సుదర్శన్, వెంకటేష్, వేణుగోపాల్ రెడ్డి హాజరై మాట్లాడారు. అర్హులందరూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు అందని వారిని గుర్తించి, వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సునీత, ఎంఈఓ చెన్నక్రిష్ణ, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రమాదాలు నివారిద్దాం



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఓం శాంతి నిర్వాహకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

ధర్మవరం అర్బన్: వాహనదారులు నిదానంగా ప్రయాణించి ప్రమాదాలు నివారించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ, ఓంశాంతి నిర్వాహకురాలు రాధ సూచించారు. పట్టణంలో ఆదివారం రోడ్డు సేఫ్టీపై బ్రహ్మకుమారీలు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అతి వేగంతోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. ప్రమాదాలు జరిగితే కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని పేర్కొన్నారు. అనంతరం ఆర్టీసీలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా బస్సులు నడిపిన డ్రైవర్లను ఓంశాంతి బ్రహ్మకుమారీలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ కార్యదర్శి నాగభూషణం, యోగా కేంద్రం నిర్వాహకులు గొర్ల నారాయణరెడ్డి, నరసింహులు, కానిస్టేబుళ్లు నరసింహులు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా పింఛన్ల పంపిణీ



వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న దృశ్యం

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని మల్కాపురం పంచాయతీలో ఆదివారం వైఎస్సార్ పింఛన్ కానుక సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పింఛన్‌ను రూ.3 వేలకు పెంచడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం లబ్ధిదారులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శంకర్‌రెడ్డి, సర్పంచ్ నందిని, వైస్ సర్పంచ్ నాగలూరు మంజునాథరెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే గ్రామ స్వరాజ్యం

- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



మేడాపురంలో లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

చెన్నేకొత్తపల్లి: పేదల పెన్నిధి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ అండగా నిలవాలని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని మేడాపురం, ఓబుళంపల్లి, చెన్నేకొత్తపల్లి, న్యామద్దల గ్రామాల్లో నిర్వహించిన వైఎస్సార్ పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామాల్లో స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు ఫింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రూ.3 వేలకు పింఛన్ మొత్తాన్ని పెంచి, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు పెద్ద కొడుకులా ఆదుకున్నారన్నారు. మండలంలో 7,117 మందికి రూ.2 కోట్ల16 లక్షలు అందజేస్తున్నట్లు తెలిపారు. గతంలో రాప్తాడు నియోజకవర్గానికి ఎమ్మెల్యే మంత్రులుగా పనిచేసిన పరిటాల కుటుంబం రక్తం పారిస్తే.. తాను ఎమ్మెల్యే గా గెలిచిన తరువాత నీళ్లు పారించి, రైతాంగానికి అండగా నిలిచానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవింద రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు దోలా రామచంద్రా రెడ్డి, నాయకులు ఎస్టీడీ శ్రీనివాస రెడ్డి, ప్యాదింటి నరసింహా రెడ్డి, మేడాపురం సూరి, హనుమంత రెడ్డి, మనేరు నరసింహులు, చిన్నా పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

చెన్నేకొత్తపల్లి: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ప్రభుత్వ 'జలకళ' ద్వారా బోర్లు వేయించుకున్న రైతులకు ఉచితంగా మోటార్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపీడీ వెంకటా చలపతి, ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవిందరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డితోనే గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారమైందని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని ఓబుళంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా వలంటీర్ వ్యవస్థ తీసుకొచ్చి, సచివాలయాల ద్వారా లబ్ధిదారులకు ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చెన్నారెడ్డి, ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవింద రెడ్డి, ఎంపీటీసీ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డిని సన్మానించిన దృశ్యం

గాండ్లపెంట: మండల కేంద్రంలో ఈనెల 2, 3 తేదీలో జరిగిన ఇస్తెమాకు అన్ని విధాలుగా సహకారం అందించిన ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డిని ఆదివారం యూత్ కమిటీ సభ్యులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ముస్లిం సాంప్రదాయ బద్ధంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, యూత్ కమిటీ సభ్యులు జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, మాజీ మండల కో–ఆప్షన్ సభ్యుడు సికిందర్, బహువుద్దీన్, అక్బర్ అలీ, యూనుస్, బాబ్‌జాన్, రఫీ, సర్దార్, రెడ్డిసాబ్ తదితరులు పాల్గొన్నారు.

పోతులయ్య స్వామికి పూజలు



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి

పుట్టపర్తి: కొత్తచెరువు మండలం నారేపల్లి గ్రామ సమీపంలో ఆదివారం పోతులయ్య స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. తలమర్లకు చెందిన ఉపాధ్యాయులు విష్ణువర్ధన్‌రెడ్డి, రజనీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతర నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు అశోక్ కుమార్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చేనేతల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి
- వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్న పట్టణ చేనేత ప్రముఖులు



చేనేత ప్రముఖులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: చేనేతల సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ చేనేత విభాగం నాయకులు కాచర్ల అంజి, సిద్ధి రాజేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన చేనేత ప్రముఖులు పామిశెట్టి నాగేంద్ర, పోలా లక్ష్మీనారాయణ, కొప్పల రమణ, డిజైనర్ సతీష్, సిరివెల్ల రమణ, చింతా వెంకటేష్, లింగం నాగరాజు, ఎల్లపు వెంకి, డిజైనర్ లోకేష్, బండారు లింగేశ్వర, బుగ్గరమేష్, ప్రకాష్, సందా మల్లికార్జున, వనం ఆది, పల్లపు మంజునాథ్, సోమశేఖర్, వెంకటనారాయణ, గుద్దిటి చౌడయ్య, దాసరివెంకటేష్, పామిశెట్టి సుబ్రమణ్యంతో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వీరందరికి కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం వైఎస్‌జగన్‌మోహన్ రెడ్డి చేనేతల సంక్షేమం కోసం వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఏటా రూ.24 వేల చొప్పున చేనేత కార్మికుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతోందన్నారు. చేనేతలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు మరిన్ని చర్యలు చేపడతామన్నారు. పట్టణంలోని చేనేత ప్రముఖులు, వ్యాపారులు పార్టీలోకి రావడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. తాను ఎల్లప్పుడు పట్టు వ్యాపారులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వారి సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తానన్నారు. పట్టు వ్యాపారులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కేతిరెడ్డి చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులమై తామంతా పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. కార్యక్రమంలో చేనేత నాయకులు చాంద్‌బాషా, చింతా మారుతి, గుర్రం రాజ, లాయర్ కృష్ణ, శంకర తేజ, యుగంధర్, శాగా మురళి, పెనుజూరు నాగరాజు, కత్తె పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్య స్వామి రథోత్సవానికి ఆహ్వానం

ధర్మవరం: పట్టణంలోని ఎస్ఎల్‌వీ మార్కెట్‌లో ఉన్న సుబ్రహ్మణ్య స్వామి నాగులకట్ట వద్ద ఈనెల 16వ తేదీన జరగనున్న సుబ్రహ్మణ్య షష్టి, రథోత్సవ వేడుకలకు రావాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని ఆలయ నిర్వాహకులు, అర్చకులు విజయ్‌కుమార్ శర్మ కోరారు. ఆదివారం ఎమ్మెల్యేను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయ కమిటీ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం, బండ్లపల్లి మంజునాథ్, దోణాదుల విజయ్ తదితరులు పాల్గొన్నారు.



సుబ్రహ్మణ్య స్వామి రథోత్సవానికి ఎమ్మెల్యే కేతిరెడ్డిని ఆహ్వానిస్తున్న దృశ్యం

మద్యం విక్రేత అరెస్ట్

తలుపుల: మండలంలోని శింగనపల్లికి చెందిన మద్యం విక్రేత గట్టు మల్లికార్జున నుంచి 6 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసికుని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ మగ్బుల్ బాషా ఆదివారం తెలిపారు. ఇకపై మండలంలో ఎక్కడైనా మద్యం అమ్మితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఏడుగురిపై కేసు నమోదు

కదిరి టౌన్: స్థానిక వేమారెడ్డి సర్కిల్ వద్ద ఉన్న సెయింట్ థామస్ స్కూల్ ఖాళీ స్థలంలో ఆదివారం కొంతమంది యువకులు మద్యం తాగి గొడవపడ్డారు. ఈ ఘటనలో మల్లమీదపల్లికి చెందిన వినోద్‌కుమార్‌రెడ్డికి గాయాలయ్యాయి. అతడు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏడుగురిపై ఫిర్యాదు చేశాడు. పట్టణానికి చెందిన రమేష్, బావా, మహబూబ్ బాషా, కుమార్, సాంబ, సుబ్బారెడ్డిపై కేసు నమోదు చేసినట్లు సీఐ నారాయణరెడ్డి తెలిపారు.

మట్కా బీటర్ అరెస్ట్

కదిరి టౌన్: పట్టణంలోని ఎస్ఎల్‌వీ బార్ సమీపంలో ఆదివారం మట్కా రాస్తున్న ఆటో డ్రైవర్ షేక్ మౌలాను పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి నుంచి రూ.10,110 నగదు, మట్కా చీటీలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు నమోదు చేసినట్లు సీఐ నారాయణరెడ్డి తెలిపారు. పట్టణంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. కేసులు నమోదు చేస్తామన్నారు.

భక్తిశ్రద్ధలతో దోసలమ్మ పండుగ



ఆలయం వద్ద భక్తుల సందడి

తలుపుల: మండలంలోని పెద్దన్నవారిపల్లి గ్రామంలో ఏటా సంక్రాంతి పండుగకు ముందు వచ్చే ఆదివారం దోసలమ్మ పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఉదయం ప్రతి ఇంటి నుంచి బోనాల గంపలు తీసుకుని దోసలమ్మ ఆలయం వద్దకు ఊరేగింపుగా వెళ్లి ప్రదక్షణలు చేశారు. పూజారులు రఘునాథ్, శివశంకర అమ్మవారిని ప్రత్యేకంగా పూజించి జంతు బలి ఇచ్చారు. వేప ఆకుపైన గ్రామస్తులు, పశువులను దాటించారు. ఇలా చేయడం వలన రోగాలు రావని వారి నమ్మకం.

ధర్మవరం కళాకారులకు నాట్య సంకల్ప అవార్డులు



అవార్డులు అందుకున్న ధర్మవరం శ్రీలలిత నాట్య కళానికేతన్ మాస్టర్, శిష్యులు

ధర్మవరం అర్బన్: హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ధర్మవరం శ్రీ లలిత నాట్య కళానికేతన్ నాట్యాచార్యులు బాబుబాలాజి శిష్యులకు నాట్య సంకల్ప అవార్డులు దక్కాయి. హైదరాబాద్‌లోని బీరంగూడగుట్టలో శ్రీ భ్రమరాంబికా మల్లికార్జునస్వామి ఆలయంలో శ్రీ వాగ్దేవి సకల కళ సంస్థ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు జరిగాయి. కార్యక్రమంలో ధర్మవరానికి చెందిన శ్రీలలిత నాట్యకళానికేతన్ నాట్యచార్యులు బాబుబాలాజీ, కమలా బాలాజీ శిష్య బృందం 17 మంది ప్రతిభ చాటారు. నాట్య సంకల్ప అవార్డులు, సంక్రాంతి నంది అవార్డులను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాస్టర్ బాబుబాలాజీని నాట్యప్రజ్ఞ అవార్డుతో సంస్థ నిర్వాహకులు సత్కరించారు.

అనంతపురం వెళ్లి పింఛన్ అందజేత

నల్లమాడ: మండలంలోని కురుమాలకు చెందిన సరస్వతమ్మ అనంతపురంలోని అక్బర్ కంటి ఆస్పత్రిలో కంటికి శస్త్ర చేయించుకుని అక్కడే చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న వలంటీర్ అంజలీదేవి ఆదివారం సొంత ఖర్చులతో అనంతపురం వెళ్లి రూ.3 వేల పింఛన్ సొమ్ము అందజేసింది. వలంటీర్ సేవా నిరతిని గ్రామస్తులు అభినందించారు.



సరస్వతమ్మకు పింఛన్ అందజేస్తున్న దృశ్యం

కలసికట్టుగా వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి




హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త శాంతకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్‌రెడ్డిని శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి: హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త శాంత ఆదివారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని ఆయన గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే.. శాంతకు పుష్పగుచ్ఛం అందజేసి, స్వాగతం పలికారు. వచ్చే ఎన్నికల్లో కలసికట్టుగా పని చేసి, వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేద్దామన్నారు. అనంతరం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కదిరికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే సేవలు అమూల్యం



మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

కదిరి అర్బన్: స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని కదిరి డివిజన్ పరిధిలోని మహిళా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖాధికారి మీనాక్షి, డీఎస్పీ శ్రీలత హాజరయ్యారు. వారు మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే మహిళా ఉపాధ్యాయులకు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం కదిరి డివిజన్ పరిధిలోని 34 మంది మహిళా ఉపాధ్యాయులకు దుశ్శాలువా కప్పి, పూలమాలతో సన్మానించారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్, నాయకులు తాహిర్‌వలీ, శ్రీనివాసులు, ఎంఈఓలు చెన్నకృష్ణ, ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

కంటి ఆపరేషన్లకు 50 మంది ఎంపిక

ధర్మవరం అర్బన్: నిరుపేదలకు కంటిచూపు అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు శీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కడప పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్యులతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెలా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తూ నిరుపేదలకు కంటిచూపు వచ్చేలా చేస్తున్నామని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని వివరించారు. ఈ శిబిరంలో 50 మంది కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారు. వారందరికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో యువర్స్ ఫౌండేషన్ సభ్యులు చాంద్‌బాషా, పోలా ప్రభాకర్, బండి నాగేంద్ర, సుకుమార్, రాధాకృష్ణ, కోటేశ్వర రావు, నాగార్జున, నామాల శ్రీనివాసులు, ఓవీ ప్రసాద్, బీఆర్ రంగనాథ్, చలపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

ప్రశాంతంగా జీవించాలి

బత్తలపల్లి: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్ఐ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని అప్పరాచెరువు, గంటాపురం గ్రామాల్లో సిబ్బందితో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని మద్యం, గుట్కాలను విక్రయించే వారి ఇళ్లతో పాటు రౌడీషీటర్లుగా పోలీసుల రికార్డులలో నమోదైన వారి ఇళ్ల, అనుమానితుల ఇళ్లల్లో తనిఖీలు చేపట్టారు. అనంతరం గ్రామసభ ఏర్పాటు చేశారు. రాబోవు ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి జీవించాలన్నారు. అనవసరమైన విషయాల్లో తలదూర్చి గొడవలు, ఘర్షణకు పాల్పడవద్దని సూచించారు. ఏఎస్ఐ సోమశేఖర్‌మూర్తి పాల్గొన్నారు.

మదీనా మసీదు ప్రారంభం



సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసులు రెడ్డిని సన్మానిస్తున్న కమిటీ సభ్యులు



సీనియర్ నాయకుడు బత్తల వెంకటరమణను సన్మానిస్తున్న ముస్లింలు

తలుపుల: మండలంలోని ఓబులరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మదీనా మసీదును ఆదివారం మత పెద్దలు, గ్రామస్తులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసులు రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బత్తల వెంకటరమణ తదితర నాయకులు హాజరయ్యారు. తొలుత వీరికి మసీదు కమిటీ సభ్యులు దుశ్శాలువాలు కప్పి, పూలమాలలతో సాదరంగా స్వాగతం పలికారు. మసీదు అభివృద్ధికి సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసులురెడ్డి రూ.50 వేలు విరాళం అందజేశారు. మసీదు అభివృద్ధికి విరాళం అందించిన ప్రతి ఒక్కరికి మసీదు కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.

నేడు గంధం ఊరేగింపు

తలుపుల: మండల కేంద్రంలోని ఎగువపేటలో ఉన్న హజరత్ షమీర్ ఔలియా దర్గాలో సోమవారం గంధం, ఉరుసు మహోత్సవం నిర్వహించనున్నట్లు దర్గా పీఠాధిపతి హజరత్ షమీర్ ఖాదరీ ఆదివారం తెలిపారు.

రేపు ఎమ్మెల్యే కేతిరెడ్డి పర్యటన

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని మల్లాకాలువ, ఓబుళనాయనపల్లి, చిన్నూరు బత్తలపల్లి, ధర్మపురి, ఆకుతోటపల్లి గ్రామాల్లో ఈనెల 9వ తేదీన ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పర్యటిస్తారని నాయకుడు గుర్రం శ్రీనివాసరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, గృహసారథులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

నేడు పింఛన్ల పంపిణీ

ఎన్పీకుంట: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ రాము, ఎంపీడీఓ ఆదినారాయణ ఆదివారం పేర్కొన్నారు. ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి ఎమ్మెల్యే సిద్దారెడ్డి హాజరవుతారన్నారు. జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.